మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 29-09-2025 | సంపుటి : 14 | సంచిక :114 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 29-09-2025 | Volume :14 | Issue:114 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## బతుకమ్మ కుంట ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** తాను హైడ్రా ఆలోచన చేసినప్పుడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొంత మందికి అర్థం కాలేదు.. కొంతమందికి అర్థయినా వారి భూముల కబ్జాలు బయటపడుతాయని వ్యతిరేకించారని తెలిపారు. ఇవాళ(ఆదివారం) అంబర్‌పేటలో పర్యటించిన రేవంత్.. బతుకమ్మకుంట ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. స్వయంగా మొదటి బతుకమ్మను కుంటలో వదిలి బతుకమ్మకుంటను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడారు.ప్రస్తుత వాతావరణంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం 2 సెంటీమీటర్ల వర్షాన్ని తట్టుకునే విధంగా గత పాలకులు హైదరాబాద్ స్ట్రక్చర్ నిర్మాణం చేశారని తెలిపారు. హైదరాబాద్ ఒకప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్మించుకున్నదని చెప్పుకొచ్చారు. కానీ.. ఇప్పుడు ఒక్క గంటలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు అవుతుందని వివరించారు. ఆనాడు నగర ప్రజలను కాపాడుకోవడానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన ప్రణాళికే మూసీ నది అని గుర్తు చేశారు. కానీ.. కబ్జాల పర్వంలో చెరువులు, నదులను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.అందుకే ప్రభుత్వం, హైడ్రా ఉక్కుపాదంతో తాటతీస్తోందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది అభివృద్ధి, తన సొంత లాభం కోసం కాదని పేర్కొన్నారు. పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం తన ఉద్దేశం కాదని వివరించారు. మూసీ ఉప్పొంగినప్పుడు %వీ+దీూ% మునిగిపోయిందని తెలిపారు. ఇక్కడ ఒక నాయకుడు కబ్జా పెట్టారని మండిపడ్డారు. అతని పేరు చెప్పాల్సిన అవసరం లేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలకు అంతీతంగా కాలేరు వెంకటేష్ పనులు చేయాలని తనని కోరారని చెప్పుకొచ్చారు. అలాగే అందరూ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పనులు తన దృష్టికి తెచ్చి పనులు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరిక మేరకు హనుమంత రావు పేరు పెట్టడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. బతుకమ్మకుంట కోసం హనుమంతరావు జీవిత ఆశయంగా పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు అంబర్‌పేట బతుకమ్మ కుంటకు వీహెచ్ పేరు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

తుమ్మిడికుంట కబ్జా చేసి %చీ%-కన్వెన్షన్ నిర్మించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలిసో.. తెలీకో.. చెరువున్న చోట హీరో నాగార్జున కన్వెన్షన్ హాల్ కట్టారని తెలిపారు. హైడ్రా కూల్చివేసి వివరాలు చెప్పాక నాగార్జున వాస్తవం గ్రహించారని చెప్పుకొచ్చారు. కబ్జా చేసిన రెండెకరాలను ప్రభుత్వానికి ఇచ్చేశారని పేర్కొన్నారు. చెరువుల బాగు కోసం సహకరిస్తానని నాగార్జున హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ ..



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మంత్రి జూపల్లి కృష్ణారావు మాటలు వింటుంటే నవ్వొస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మంత్రులు తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందో లేదో అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అచ్చంపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగర్జన సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. అచ్చంపేట నుంచి జైత్రయాత్ర మొదలుపెడుతున్నామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. గతంలోనే తాము ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంపును అడ్డుకున్నామని గుర్తు చేశారు. మళ్లీ పెంపునకు కర్ణాటక ప్రభుత్వం చర్యలు చేపడితే నల్లమల పులిబిడ్డగా చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తారో చూడాలని ఎద్దేవా చేశారు.గతంలో ఆర్డినెన్స్‌పై గట్టిగా హెచ్చరించిన పులి మాజీ సీఎం కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఆల్మట్టిని అడ్డుకునే దమ్ముంటే రాహుల్ గాంధీతో చెప్పి కర్ణాటక సీఎంను పిలిపించి ఎత్తును అడ్డుకోవాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి నల్లమల పులికాదు.. నల్లమల నక్క.. అని విమర్శించారు. పెంచుతామన్న పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్న రెండున్నరవేలకు మొండిచేయి చూపారని ఆరోపించారు. కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికీ పంపిణీ చేసి ప్రభుత్వ తీరును ఎండగడతామని ధీమా వ్యక్తం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఏమయ్యిందని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రంగా మారుతుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మోసపోతే గోస పడతామని కేసీఆర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు యూరియా విషయంలో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. సన్నవడ్లకు బోనస్ అనేది బోగస్ అయ్యిందని విమర్శించారు. అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి తాము శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు చేయటానికి

2లో


## ఉపరాష్ట్రపతి తో ప్రధాని మోదీ భేటీ

**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** దేశ రాజకీయ పరిణామాల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కలిశారు. ఇటీవలే ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన రాధాకృష్ణన్‌ను ప్రధానమంత్రి %ఆ% ఆయన నివాసం, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్ వద్ద కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం %ఆ% ద్వారా వెల్లడించింది. "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, నేడు గౌరవనీయ ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ గారిని వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు" అని పోస్ట్‌లో పేర్కొంది. ప్రధాని మోదీ కూడా ఈ భేటీ గురించి ట్వీట్ చేశారు. ఈ భేటీలో దేశ రాజకీయ

2లో



## ఆయుధాలు వీడితే ఒక్క పోలీసు బుల్లెట్ కూడా పేల్చం



**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదని, ఆయుధాలు వీడాల్సిందేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ఆయుధాలు వీడితే ఒక్క పోలీసు బుల్లెట్‌ను కూడా పేల్చమని చెప్పారు. ఢిల్లీలో ఆదివారంనాడు 'నక్సల్ ముక్త్ భారత్'పై సెమినార్ ముగింపు సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ, మావోయిస్టులు లొంగిపోతే స్వాగతిస్తామని, వారికి పునరావాసం కల్పిస్తామని అన్నారు 'ఇటీవల కొంత గందరగోళం సృష్టించేందుకు ఒక లేఖ రాశారు. ఇంతవరకూ జరిగిందంతా పొరపాటని, లొంగిపోవాలని తాము అనుకుంటున్నందున కాల్పుల విరమణ ప్రకటించాలని అందులో కోరారు. దానికి నేను చెప్పే సమాధానం ఒకటే. కాల్పుల విరమణ ప్రసక్తే లేదు. లొంగిపోవాలని అనుకుంటున్నప్పుడు కాల్పుల విరమణ అవసరం ఏముంది? మీరు ఆయుధాలు వదిలి రండి. పోలీసులు ఒక్క బుల్లెట్ కూడా పేల్చరు' అని అమిత్‌షా స్పష్టం చేశారు.మావోయిస్టుల కాల్పుల విరమణ ఆఫర్‌ను స్వాగతిస్తున్న వారిపై అమిత్‌షా మండిపడ్డారు. వామపక్ష తీవ్రవాదంపై చేపట్టిన 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను ఆపేయాలని ఇటీవల వామపక్షాలు ముఖ్యంగా సీపీఐ, సీపీఐ-ఎంలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయని చెప్పారు. 'మావోయిస్టులను ఎందుకు రక్షించాలని వాళ్లు అనుకుంటున్నారు? గిరిజన బాధితుల మానవ హక్కుల పరిరక్షణకు ఎన్జీవోలు ఎందుకు ముందుకు రావడం లేదు? ప్రభుత్వానికి సుదీర్ఘ లేఖ రాసిన వాళ్లు ఎప్పుడైనా గిరిజన బాధితులపై ఒక ఆర్టికల్ రాయడం కానీ, ప్రభుత్వానికి సలహా కానీ ఇచ్చారా?' అని ప్రశ్నించారు.

2026 మార్చి 31 కల్లా..

వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా దేశాన్ని నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పిస్తామని అమిత్‌షా పునరుద్ఘాటించారు. అయితే నక్సలిజంతో ప్రవేయమున్న వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చేంత వరకూ నక్సలిజంపై పోరాటం కొనసాగుతుందని చెప్పారు. నక్సలైట్లను అరెస్టు చేసేందుకు, లొంగిపోయేలా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తాము తీసుకున్నామని, ఒక అవకాశం కూడా ఇచ్చామని చెప్పారు. లొంగిపోతే పునరావసం కల్పించే పాలసీని కూడా తెచ్చామని చెప్పారు. అయినప్పటికీ ఆయుధాలు తీసుకుని అమాయక ప్రజల ప్రాణాలు తీస్తామంటే భద్రతా దళాలకు వారిని మట్టుబెట్టడం మినహా మరో మార్గం ఉండదన్నారు. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం ఇస్తామని స్పష్టంచేశారు.

## డ్రగ్స్‌పై నిఘా ఉంచుతాం: వీసీ సజ్జనార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** శాంతి భద్రతల విషయంలో గతంలో వ్యవహరించినట్లుగానే ఇక ముందూ ఉంటానని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా నియమితులైన వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోకి తిరిగి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ సీపీగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం.. తిరిగి తనను ఆ పదవిలో నియమించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన



## అంబర్‌పేటలో సీఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహానగరంలో వందశాతం మురుగు నీటిని శుద్ధి చేసే లక్ష్యంతో %ూ%లకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ(ఆదివారం) జీహెచ్ఎంసీ పరిధిలోని అంబర్‌పేటలో జలమండలి నిర్మించిన 6 ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అమృత్ 2.0 పథకం కింద ఔటర్‌లో మరో 39 ఎస్టీపీ ప్లాంట్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, %+వీజ% మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,

2లో



## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ ..

రేవంత్ రెడ్డికి చేతకావటం లేదని ఆరోపించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే పనులు చేపట్టడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీకి భయపడి ఆల్మట్టిపై రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని మండిపడ్డారు.

రాష్ట్రానికి పెద్ద మనిషి అయిన సీఎం రేవంత్ రెడ్డి తమకు అప్పు పుట్టడం లేదని చెప్పటం సిగ్గుచేటని కేటీఆర్ విమర్శించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. త్వరలో అచ్చంపేటకు మంచి నాయకుడిని నియమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సభకు మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామారెడ్డి, నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు విజయుడు, ఇన్ ఛార్జ్ మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు హాజరయ్యారు.

## ఉపరాష్ట్రపతి తో ప్రధాని మోదీ భేటీ

పరిస్థితులు, ముఖ్యమైన జాతీయ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించినట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా పార్లమెంట్‌లో శాసన కార్యక్రమాలు వేగంగా జరుగుతున్న తరుణంలో, ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

రాధాకృష్ణన్ ఇటీవలే ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించగా, దేశంలోని రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవిని చేపట్టిన ఆయనకు అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంలో ప్రధాని మోదీ స్వయంగా వెళ్లి కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## డ్రగ్స్‌పై నిఘా ఉంచుతాం: వీసీ సజ్జనార్

కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే నెంబర్ వన్ కమిషనరేట్‌గా హైదరాబాద్‌ను తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. డ్రగ్స్ నివారణలో ముందు ముందు కఠినంగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకునే వారు, డ్రగ్స్ విక్రయించే వారితోపాటు డ్రగ్స్ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని ప్రకటించారు. ప్రజల కోసమే పని చేస్తానని.. ప్రజల సహకారంతోనే పని చేస్తామని ఆయన పేర్కొన్నారు.పోలీస్ శాఖను మరింత ఫ్రెండ్లీగా మారుస్తామన్నారు. దేశంలోనే నెంబర్ వన్ పోలీసింగ్ వ్యవస్థను తీర్చిదిద్దడానికి తాను ప్రయత్నిస్తానని చెప్పుకొచ్చారు. డ్రగ్స్ నివారణపై ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. ఈ సమస్యను నియంత్రించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. జీహెచ్ఎంసీ ఇతర శాఖల ఉన్నతాధికారులను సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్య నియంత్రణ చేస్తామని తెలిపారు. ప్రయాణ సమయాన్ని తగ్గించేలా వాహనదారులకు ట్రాఫిక్ సమస్య నియంత్రిస్తామని చెప్పారు. ఏ శాఖలో ఉన్న తన పని తాను చేస్తానన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని సజ్జనార్ పేర్కొన్నారు.

## అంబర్‌పేటలో సీఎం రేవంత్ పర్యటన


జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఆరు ఎస్టీపీలను 332 ఎంఎల్?డీల సామర్థ్యంతో జలమండలి నిర్మించింది. రూ.319.43 కోట్లతో 212 ఎంఎల్?డీ సామర్థ్యంతో అంబర్‌పేట ఎస్టీపీ నిర్మించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే మురుగునీటిని శుద్ధి చేసేలా ప్రభుత్వం ఎస్టీపీలను నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ఎస్టీపీల పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. మొత్తం 45 ఎస్టీపీల నిర్మాణానికి ప్రభుత్వం డీపీఆర్‌లు రూపొందించగా వీటిలో పూర్తయిన ఆరు ఎస్టీపీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

## రాంనగర్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



**ఘట్కేసర్ సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రాంనగర్ లోని 5వార్డ్ లో 7వ రోజు అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవంలో పాల్గొన్న కేశపావుల వినోద్



**పోచారం సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోనీ కాశ్వాని సింగారం గ్రామంలో దుర్గ మత నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా దుర్గామాతను దర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోవడం జరిగింది. కర్ర రాజేష్ పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్. వినోద్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అన్నివేళల అందరికీ ఉండాలని, నవరాత్రులు శ్రద్ధతో నిర్వహించి అమ్మవారిని కొలిస్తే ఏ కోరికనైనా తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, కాచు వాణి సింగారం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతినగర్ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

### -ఉప్పల్ డివిజన్ శాంతినగర్ లో వైభవంగా బతుకమ్మ సంబరాలు





**ఉప్పల్ సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం. శాంతినగర్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గొల్కొండ అరుణ , దాసరం రూతమ్మ , గట్టు ఇందిరా , గుండెల్లి అనిత , యదారం విజయ , జనగాం జైలక్ష్మి, లింగంపల్లి స్రవంతి , మెడ హేమలత , కొండమడుగు రేణుక , ఎడ్ల సుశీల , గౌరపెల్లి పెంటమ్మ, సంఖ్య పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ విశ్వవిద్యాలయంలో సి ఎస్ ఈ ఫ్రెషర్లకు ఘన స్వాగతం




**పోచారం సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, ఓసారి మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో అనురాగ్ విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తన ఫ్రెషర్స్ పార్టీ “ఉత్కర్ష్ 1.0”ను విజయవంతంగా నిర్వహించింది. అనురాగ్ కుటుంబంలోకి కొత్త బ్యాచ్ సి ఎస్ ఈ విద్యార్థులను (2కే25) హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

డాక్టర్ జి విష్ణు మూర్తి డీన్ సిఎస్ఇ మరియు డాక్టర్ సిద్ధార్థ ఘోష్ డైరెక్టర్ ఓ ఐ ఏ ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు, డాక్టర్ కె శివ రెడ్డి హెచ్ఓడి గణిత శాస్త్రాన్ని గౌరవ అతిథిగా ఆహ్వానించబడ్డారు.

అధ్యాపక సభ్యులు, సమన్వయకర్తలు మరియు విద్యార్థి నాయకుల సమక్షంలో అధికారిక ప్రారంభ సెషన్‌తో కార్యక్రమం ప్రారంభమై, తర్వాత విద్యార్థుల సృజనాత్మకత మరియు ఉత్సాహాన్ని ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు, సరదా ఆటలు మరియు ఆకర్షణీయమైన కార్యకలాపాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం మిస్టర్ %డ% మిసెస్ ఫ్రెషర్ పోటీ, ఇది కొత్తవారి ఆత్మవిశ్వాసం మరియు ప్రతిభను వెలికితీసింది.

విద్యార్థులలో బంధం, విశ్వాస నిర్మాణం మరియు బృంద స్ఫూర్తిని ప్రోత్సహించే చిరస్మరణీయ వేదికను సృష్టించినందుకు నిర్వాహక బృందం చేసిన కృషిని కోఆర్డినేటర్లు మరియు ఫ్యాకల్టీ సభ్యులు అభినందించారు. విభాగంలో తమ ప్రయాణానికి నాంది పలికిన విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం మరియు ఉల్లాసమైన వాతావరణం కోసం ఫ్రెషర్లు తమ ఉత్సాహాన్ని మరియు కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఫ్యాకల్టీ, కోఆర్డినేటర్లు

డాక్టర్ పి రాజశేఖర్ రెడ్డి,

శ్రీమతి ఎ దుర్గా భవాని, సిఎస్ఇ, ఎయు విభాగం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కూలి రేట్ల పెంపు కోసం అలుపెరుగని పోరాటం చేసిన విప్లవకారుడు కామ్రేడ్ వేముల పెద్ద లింగయ్య



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 28)**కూలీరెట్ల పెంపు కోసం అలుపెరుగని పోరాటం చేసిన విప్లవకారుడు కామ్రేడ్ వేముల పెదలింగయ్య అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ సంపేట కాశయ్య అన్నారు.కామ్రేడ్ వేముల పెదలింగయ్య రెండవ వర్ధంతి కామ్రేడ్ సంపేట కాశయ్య అధ్యక్షతన మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ భయ్యం పెద్ద లింగయ్య జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంపేట కాశయ్య మాట్లాడుతూ కామ్రేడ్ వేముల పెద లింగయ్య కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి నాయకత్వంలో పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారని, ఆయన కూలీల రేట్ల పెంపు కోసం , సారా వ్యతిరేక ఉద్యమాలలో పాల్గొని అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన గాని లింగయ్య ముందుండి నడిచేవారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు వేముల అవిలయ్య, కాసం వీరయ్య,వయ్య జానయ్య, మరిపెల్లి సాయిలు, మరి పెల్లి మల్లయ్య, కొండం నాగరాజు, కడారి సైదులు, కొత్తపెల్లి ఎల్లయ్య, భూషబోయిన రమేష్, పెరుమాళ్ళ లక్ష్మయ్య, వేముల గణేష్, అనంతోజు నాగరాజు, భయం భాస్కర్, భూషబోయిన లింగమూర్తి, మరి పెల్లిసోమయ్య, రింగ్ శేఖర్, మరి పెల్లి సతీష్, సమద్ పాషా,పవన్, కాత నరేష్, రాజు, జానీ ,వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన యజమాన్యం





**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి చొరవ వల్ల భవన నిర్మాణ కార్మికుడికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన యాజమాన్యం.శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలిలో ఇటీవల జరిగిన భవన నిర్మాణ కార్మికుడు పనిచేస్తుండగా సేఫ్టీ కరెక్ట్ లేక భవనం పైనుంచి కింద పడడం జరిగింది. అతనిని వెంటనే స్థానిక కార్మికులు హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది.

భవన నిర్మాణ కార్మికుని కుటుంబ సభ్యులు యజమాన్యంనీ న్యాయం చేయమని అడిగినా నిర్లక్ష్యం వహిస్తూ యజమాని పట్టించుకోకపోవడంతో, ఎవరైతే కార్మికుల పట్ల న్యాయం చేస్తారని తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని ఆశ్రయించడం జరిగింది.వెంటనే స్పందించిన రవి కుటుంబ సభ్యులను తీసుకెళ్లి నానకరం గుడలోని యజమానంతో మాట్లాడి యజమాన్యం కూడా పూర్తి సహాయ సహకారాలు కార్మిక న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బి ఆర్ ఎస్ ఫోకస్

## సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

**తిరుమలగిరి, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి పట్టణంలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని నాయకులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేసి, బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.




# ఏసిటిఓ కొలువు సాధించిన సంపతి నరేష్



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 28)** చదువుకు పేదరికం అడ్డు కాదని చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు సంపతి నరేష్. నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి, చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్న తపనతో గ్రూప్ -2 కి ప్రిపేర్ అవుతూ కష్టపడి చదివారు.తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించినటువంటి గ్రూప్ 2 ఫలితాల్లో ఏసిటీవో ఉద్యోగానికి ఎంపికయ్యారు. నరేష్ అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించి పదవ తరగతి ఫణిగిరి ప్రభుత్వ పాఠశాలలో చదివి,,ఇంటర్ సూర్యాపేట ప్రభుత్వ కళాశాలలో, డిగ్రీ సూర్యాపేట మహర్షి కాలేజీలో పూర్తి చేశాడు. చిన్నతనం నుండే చదువుపై ఆసక్తి పెంచుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివి నిన్న వెలువడినటువంటి గ్రూప్ టు ఫలితాల్లో368 మార్కులు సాధించి 523 ర్యాంకుకు గాను ఏసిటీవోగా ఎంపికయ్యారు. నరేష్ ఎసిటిఓగా నియామకం కావడం పట్ల వారి తల్లిదండ్రులు బంధుమిత్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బహుజన బిడ్డల బతుకులతో ఆడుకోవద్దు..!

## బి ఎస్ పి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాష్



**మునుగోడు, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి అధికార యంత్రాంగం తమ ఇష్టానుసారంగా వార్డుల రిజర్వేషన్లు ప్రకటించిందని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు తగరం సుభాష్ అన్నారు. దీనిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీ జనాభా ఉన్నవార్డులో జనరల్ రిజర్వేషన్ పెట్టి స్థానిక సంస్థల్లో కూడా రెడ్డిలకు అధికారం ఉండాలని చేస్తుందన్నారు.

ఇలా కాకుండా ఎస్సీ జనాభా ఉన్న వార్డులో ఎస్సీ రిజర్వేషన్ బీసీ జనాభాలో ఉన్న వాటిలో బీసీ రిజర్వేషన్ కేటాయించాలని అధికారుల్ని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్థానిక ఎన్నికల్లో సీట్ల చోరీ చేయడానికి కంకణం కట్టుకున్నాడాని, ప్రజలారా ఇప్పటికైనా మళ్ళీ మోసపోకండి బహుజన బిడ్డల బతుకులతో ఆడుకోవద్దని ఆయన అన్నారు.

# మునుగోడు మండల కేంద్రంలో అతి తక్కువ ధరకి, రుచికరమైన బిర్యాని



**మునుగోడు,సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** మునుగోడు మండల కేంద్రంలో నూతనంగా పి ఎల్ ఎస్ బిర్యానీ సెంటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఎల్ ఎస్ బిర్యానీ సెంటర్ అధినేత పందుల లింగస్వామి మాట్లాడుతూ, అతి తక్కువ ధరకి, రుచికరమైన బిర్యాని మునుగోడు మండల కేంద్రంలో ప్రతి రోజు అందుబాటులో ఉంటుందని, అదేవిధంగా ఆర్డర్లపై బిర్యాని సప్లై చేపడుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఉప సర్పంచ్ పందుల పవిత్ర - శ్రీను, పందుల సంపత్, కుమార్, ఎర్రబెల్లి శంకర్ రెడ్డి, అనంత సాయికుమార్, సునీల్, సులేమాన్, కట్టెల సుఖేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు సమీక్షా సమావేశం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ధ్యక్షతన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పర్యవేక్షణలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో ఆదివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, పలు డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ %-% ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించడం ప్రతి కార్పొరేటర్ ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉండి, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కార్పొరేటర్లు తమ విభాగాల్లో ప్రజల ఆరోగ్యం, మౌలిక వసతులు, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల్లో అవగాహన పెంచాలని ఆయన అన్నారు. సమష్టిగా కృషి చేసి ప్రజా ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా కార్పొరేటర్లు తమ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పేద ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయాలు, తాగునీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ప్రజలతో ప్రత్యక్ష సంప్రదింపులు



కొనసాగిస్తూ వారానికి ఒకసారి విభాగ స్థాయి సమీక్షలు నిర్వహించాలన్నారు.పార్టీ బలపరచడం లో, ప్రజా సేవల్లో కార్పొరేటర్లు ముందుండాలని స్పష్టం చేశారు.జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి డివిజన్ ప్రజల సమస్యలు ఒకటే కాబట్టి, సమష్టిగా కలిసి పని చేస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని ఆయన చెప్పారు.

# తిరుమలగిరి పట్టణ రజక యువజన కమిటీ ఎన్నిక



**తిరుమలగిరి, సెప్టెంబర్ 28 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి :** తిరుమలగిరి రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న మరియు సంఘం పెద్దల సమక్షంలో తిరుమలగిరి రజక యువజన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటీ అధ్యక్షుడు గా ఆమనగంటి వెంకటేష్,ఉపాధ్యక్షుడగా పులిమామిడి నాగరాజు,ప్రధాన కార్యదర్శి గా దామెరనరేష్,కోశాధికారి గా పులిమామిడి మహేష్,ప్రచార కార్యదర్శిగా ఆమనగంటి రాము,సహా ప్రచార కార్యదర్శిగా ఆమనగంటి కృష్ణా,గౌరవ అధ్యక్షుడు గా పులిమామిడి నరేష్,గౌరవ సలహాదారు గా పులిమామిడి నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

# ఓనమ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ ఓనమ్ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోనం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాధ్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసుధన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** దసరా పర్వదినం సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఎనక్లేవ్,జవహర్ నగర్ కాలనీ,కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓ వెంకటేష్, కాజా, పాత్రికేయ మిత్రులు మల్లేష్,నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.



# బొడ్రాయి పండుగ కు హాజరైన మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి




**ఘట్కేసర్, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో బొడ్రాయి పండుగ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బొడ్రాయి పండుగకు ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, మాదారం గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల కొండల్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, రేసు లక్ష్మారెడ్డి, బద్దం జగన్మోహన్ రెడ్డి, మంకయ్య , టిఆర్ఎస్ పార్టీ వివిధ హెూదాలో ఉన్న నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు



**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ పట్టణం హనుమాన్ నగర్ లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మహా చండి అలంకారంలో భక్తులకు దుర్గాదేవి దర్శనం ఇచ్చారు పూజలు అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పగిళ్ల శివ, రావుల రాజశేఖర్,, శివశంకర్, రవి, సందీప్, గజ్జి శివ, మంజునాథ్, నవీన్, గంజి శ్రీనివాస్ షణ్ముఖ చారి శ్రీరామదాసు గంజి శివ తదితరులు పాల్గొన్నారు

# నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**తిరుమలగిరి ,సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి పట్టణంలోని ఆదర్శనగర్ లో బిఆర్ఎస్వి నాయకులు కారుపోతుల నరేష్ మాతృమూర్తి జయమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ వారి నివాసానికి విచ్చేసి జయమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# 19వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



**ఘట్కేసర్ సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 19వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

ఈ రిలే నిరాహార దీక్షలో కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, సామల బాల్ రెడ్డి, కట్ట బాబు రెడ్డి, పడమటి శ్రీనివాస్ రెడ్డి, కంట్లం శివకుమార్ పాల్గొన్నారు. మధ్యాహ్నం రైతులందరూ కలిసి ప్రభుత్వ పై నిరసనగా వంటావార్పు నిర్వహించి మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ సభకు సంఘీభావంగా రేసు లక్ష్మారెడ్డి , పన్నాల కొండల్ రెడ్డి, బొక్క కృష్ణ రెడ్డి, మేకల నర్సింగ్ రావు, బొడుగే శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంకు కాలనీ దుర్గామాత అమ్మవారి కి ఒడి బియ్యం సమర్పించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత

**-దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల**



**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ దుర్గామాత అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత ఒడిబియ్యాన్ని సమర్పించుకున్నారు. అనంతరం కళ్యాణపురి కాలనీ లో ఏర్పాటు చేసిన చండీ హోమం కార్యక్రమంలో దుర్గామాత అమ్మవారి మండపాలను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దర్శించుకున్నారు.డివిజన్ లోని సాయిరాం నగర్ కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ, కళ్యాణ్ పూరి కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలలో ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు, అనంతరం-అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాధన వితరణ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, బంటి ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న చామకూర మల్లారెడ్డి

## ఎంపి ముజీబ్ భాయ్ సహకారంతో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





**పోచారం సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహ కల్ప లో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివారం రోజు మధ్యాహ్నం అన్నదాత ఎంపి ముజీబ్ బాయ్ సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 7వ రోజు మహా చండి రూపంలో ఉన్న దుర్గామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాలుపంచుకుని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు, ఈ పూజా కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి, సామల సందీప్ రెడ్డి, పోచారం మాజీ వార్డు సభ్యురాలు పయ్యావుల లక్ష్మీ జానకిరాములు ఆర్ జి కె సొసైటీ మాజీ అధ్యక్షులు గోకార ఆంజనేయులు గౌడ్ పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్ లతోపాటు ఆదర్శ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి గుల్మోహార్ పార్క్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (%=ూూ%) విజయదశమి ఉత్సవం లింగంపల్లి లోని గుల్మోహర్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా.కెఎస్ఎన్ నిఖిలేశ్ ముఖ్య అతిథిగా,హెచ్.మోహన్ కుమార్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు.అనేక మంది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయం సేవకులు పూర్ణ గణవేష్ ధరించి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శక్తిని ఆరాధిస్తూ ఆయుధ పూజ నిర్వహించారు. భరతమాతను ఆరాధిస్తూ ఏకాత్మతా స్తోత్రం అందరూ కలిసి పఠించటం జరిగింది. ప్రేరణ దాయకం అమృతవచనం, శత వసంతాలు జరుపుకునే సంఘ గీతాన్ని ఆలపించారు.వక్త మాట్లాడుతూ “అధర్మం పై ధర్మం యొక్క విజయం విజయదశమి. 1925 వ సంవత్సరం విజయదశమి రోజు ప్రారంభించబడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనేక అవరోధాలను అధిగమించి, ఎన్నో విజయాలు సాధించి ఈ 2025 వ సంవత్సరం విజయదశమి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ లోని హిందువులు భారతదేశానికి చేరుకోవడంలో సహాయం చెయ్యడం, దేశ సంస్కృతికి చిహ్నమైన రామజన్మభూమి ఆలయ నిర్మాణం, కన్యాకుమారిలో వివేకానంద స్మారక నిర్మాణం, ప్రకృతి విపత్తులైన దివిసీమ ఉప్పెన, కరోనా సమయాల్లో ప్రజలకు అండగా ఉండటం, వ్యక్తి నిర్మాణం ద్వారా ప్రజల్లో దేశభక్తిని పెంచటం వంటివి %=ూూ% విజయాలలో కొన్ని. ప్రజలు విలువలతో కూడిన జీవనాన్ని సాగించాలని పంచ పరివర్తన్ పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రబోధన, సామజిక సమరసత, స్వదేశీ మరియు పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాటించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్దేశించింది.” అన్నారు.

# మహిళలకు చీరలు అందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.



**కూకట్పల్లి, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్):** బతుకమ్మ పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని ఆడపడుచులకు బతుకమ్మ దసరా పండుగలు ఆనందంగా జరుపుకోవాలని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ చేతులమీదుగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి మహిళలందరికి సారెగా చీరలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ పేదింటి ఆడపడుచులు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళలకు బతుకమ్మ చీరలను అందించిన కార్పోరేటర్ వెంకటేష్ గౌడ్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియచేసారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.

కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ దసరా ఉత్సవాలకు డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని మరియు పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలియచేసారు. మనమందరం కలిసి ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు.

కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలకు హాజరైన జనసేన నాయకులు



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 28(కూకట్ పల్లి):**దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలకు జనసేన నాయకులు ప్రేమ కుమార్ హాజరైనారు.

ఆదివారం మూసాపేట్ డివిజన్ శ్రీశ్రీ ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ తూమ్ మనోజ్ కుమార్, ప్రెసిడెంట్ తూమ్ శైలేష్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , పండుగ సూర్య ,పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, గోపి మరియు ఉత్సవ కమిటీ వైస్ ప్రెసిడెంట్ జి .కార్తీక్ ,జనరల్ సెక్రెటరీ నప్పారి చంద్రశేఖర్ మరియు సభ్యులు బి. నరేంద్ర, ప్రణవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు. ?

# ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కొమ్మగోని రమాదేవి

**ఘట్కేసర్ సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ సీ2 పార్క్ వద్ద నీలిమ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో మాజీ కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహిపాల్ గౌడ్ పాల్గొని, ఎన్ఎఫ్సీ నగర్ కాలనీ వాసులంతా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన నీలిమ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బొక్క ప్రభాకర్ రెడ్డి, యాదగిరిరావు, జంపాల రమేష్, కాలనీ పెద్దలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ఉప్పల్ డివిజన్ ప్రజలకు దసరా కానుకగా.. అభివృద్ధి పనులకు రూ.2.78 కోట్ల నిధులు మంజూరు

### – కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి

### సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ ప్రజలకు దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డివిజన్ అభివృద్ధికి పనులకు రూ. 2.78 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కావేరీ నగర్ కాలనీలో కాలువ లైన్ పునరుద్ధరణ పనులకు రూ. 39.70 లక్షలు,సాయి బాబా కాలనీ డ్రైనేజీ లైన్ పునరుద్ధరణ పనులకు రూ.19.37 లక్షలు,శేషసాయి నగర్ ఈగిల్ రెసిడెన్సీ మార్గంలో డ్రైనేజీ లైన్ పునరుద్ధరణ పనులకు రూ. 63.80 లక్షలు మంజూరు, భరత్ నగర్ నుండి శ్రీరామ కాలనీ వరకు డ్రైనేజీ లైన్ పునరుద్ధరణకు రూ. 32.10 లక్షలు,శాంతి నగర్ కాలనీ నుండి సత్యనగర్ కాలనీ వరకు డ్రైనేజీ లైన్ పునరుద్ధరణకు రూ. 38.00 లక్షలు,స్వరూప్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.85 లక్షల నిధులు మంజూరు అయినట్లు కార్పోరేటర్ వివరించారు. ఉప్పల్ డివిజన్ ప్రజలకు దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కి ఉప్పల్ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయా ప్రాంతాలు త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు.

## శ్రీ దుర్గా పరమేశ్వరి ఆలయంలో మహా చండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గా పరమేశ్వరి



**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన గల వెలుగుగుట్ట దేవాలయం నందు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఏడవ రోజు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు మహాచండీ అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకము, దుర్గాసూక్తము, శ్రీ సూక్తంతో మహాభిషేకము, మహాలక్ష్మీ అలంకారము, సుహాసినిలచే కుంకుమార్చన, 16 రకాల హారతులు మరియు మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది. తదనంతరము చండీ హెూమము పేద పండితులచే నిర్వహించడం జరిగింది. అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అలాగే సాయంత్రం 6 గంటలకు శ్రీచక్రానికి కుంకుమార్చన జరిగినది. తదనంతరం మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితోపాటు దేవాలయ కార్యనిర్వాహణాధికారి మరియు కమిటీ సభ్యులు రఘు, మురళీకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి దాతలు విజయ్ కుమార్ , సురేష్ బాబు , రాజకుమార్ పాండే , గొరిగే మల్లేష్ (ఏ.జి.పి) దంపతులు, మంజుల,లక్ష్మి,కవిత,సునీత విశేషమైన భక్తులు నడుమున ఈరోజు కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. నేడు అమ్మ వారు సరస్వతీ అలంకారంలో దర్శనం ఇవ్వనున్నారు.



## గ్రేడ్ 2 కమిషనర్ శ్రావణిని అభినందించిన బండి రమేష్



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం జరిగిందే నీళ్ల నిధులు నియామకాల కోసం. అలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన రాష్ట్రంలో పది ఏండ్లు విచ్చలవిడి అధికారం అనుభవించి కేవలం తన కుటుంబం తన వర్గం కోసం నీళ్ల దోపిడీ, నిధుల దోపిడీ, నియామకాల దోపిడీ చేసి ఇతరులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా జీవితాలు ప్రాణాలతో ఆటలు ఆడి వందలాది మంది విద్యార్థులు నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకున్న పాపిష్టి కేసీఆర్ పాలన నుండి విముక్తి ఇప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర కళలను సాకారం చేస్తూ తెలంగాణ చరిత్రలో తొలిసారిగా భారీగా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. దానికి ప్రత్యక్ష నిదర్శనం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ కు చెందిన ప్రభాకర్ రెడ్డి నగర్లోని పూజారి లింగయ్య యాదవ్ పుత్రిక కుమారి పూజరి శ్రావణి గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రేడ్ 2 కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకుయున్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులు ప్రజలతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలియజేస్తూ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బడుగుబలహీన వర్గాలకు సామాజిక న్యాయంతో పాటు విద్యా వైద్యం అలాగే ఉద్యోగ అవకాశాలు కలిపిస్తూ సామాజిక ఆర్థిక ఆరోగ్య భద్రతకు సముచిత స్థానం కలిపిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకా నగర్ ,ఉప్పల్ డివిజన్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిలకనగర్ డివిజన్,శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,గణేష్ నగర్ కాలనీ, ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన మండపం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రామంతపూర్ లో విజయదశమి వేడుక






**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** ఒకప్పుడు ఆత్మన్యూనతతో ఉన్న హిందువు ఈనాడు 'గర్వీసే కహెూహం 'హిందూ' అనే స్థితకి రావడానికి సంఘం యొక్క 100 ఏళ్ళ ప్రయాణడు కారణమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భాగ్ కార్యవాహక్ లింగంపల్లి పురుషోత్తమ్ జీ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం స్వయం సేవకుల ద్వారా సమాజంలో సామాజిక సమరసత, స్వదేశీ, పౌర విధులు, కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని కోరారు. గత నూరు సంవత్సరాలుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో సంఘటన, వ్యక్తి నిర్మాణం, జాతీయ శీల నిర్మాణం చేపట్టడం దేశభక్తిని పెంపొందించడం జరిగిందన్నారు. రామంతాపూర్ నగర్, బాలకృష్ణానగర్ బస్తీ విజయదశమి ఉత్సవ కార్యక్రమానికి అతిధిగా గంజి యాదగిరి (రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్) పాల్గొన్నందుకు చాలా ఆనందంగా, గర్వంగా ఉదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లిటం నరసింహారెడ్డి, మహేశ్వర్ రెడ్డి స్వయం సేవకులు, కుటుంబాలతో పాల్గొన్నారు.

## 126వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్





**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ మనసులో మాట 'మన్ కీ బాత్' 126 వ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేసి బిజెపి నాయకులు,కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో కలిసి మాన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాలకంటే ఎక్కువగా సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ, ఆరోగ్య, యువత ప్రేరణ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని, ప్రజల సూచనలను తీసుకుని వాటిని ప్రసంగంలో ప్రస్తావించడం ఈ మన్ కీ బాత్ ప్రత్యేకతగా నిలిచిందని, ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తన 126వ "మన్ కీ బాత్" లో దేశ ప్రజలకు ముఖ్యమైన సందేశం అందించాలని వెల్లడించారు.

## మల్లికార్జున నగర్ శ్రీ దుర్గా భవాని అమ్మవారి సన్నిధిలో ఘనంగా చండీ హోమం

### – ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్






**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** చిలుకా నగర్ మల్లికార్జున నగర్ లో శ్రీ దుర్గా భవాని అమ్మవారి సన్నిధి వద్ద చండీ హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరై హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని అమ్మవారి చండీ హోమం విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూరి అనిల్ కుమార్, సంఘీ స్వామి యాదవ్, వనమాల కిరణ్, తాటి సంపత్, అరుణ్ కుమార్, శుభం తోమార్, మంగళపల్లి మహేష్, అపని రమేష్, గోవింద్ రెడ్డి, తిరుపతి,నరసింహ, ఆంజనేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం కూడా విజయవంతంగా పూర్తి చేశారు. సహకరించిన కాలనీవాసులకు మల్లికార్జున్ నగర్ చిల్కానగర్ వాసులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆలయాల అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే : మాజీ మంత్రి హరీష్ రావు





**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శిల్పారామంలో ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా మన గుడి– మన బలం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సూరభి వాణి దేవి లు హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలు చేయలేని పనులు దేవుడిపై ఉన్న విశ్వాసం, నమ్మకం చేస్తాయని పేర్కొన్నారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు అర్చకులకు సిబ్బందికి వేతనాలు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఆలయాలకు ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని చెప్పారు . భవిష్యత్ తరాలకు విశ్వాసం నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వేణుగోపాలాచారి, దేవి ప్రసాద్ పలువురు నేతలు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్





**మేడిపల్లి, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారు 6వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దర్శించుకున్నారు.

అమ్మవారి పూజ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ సరస్వతి సంతోష్ రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు మరియు ఎం కన్వెన్షన్ వెంకట రమణ పార్వతి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

అనంతరం అమ్మవారి మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించారు.

ఈ పూజ కార్యక్రమంలోశ్రీ మతా సేవ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మి, సరస్వతి కాలనీ అధ్యక్షాకార్యదర్శులు రవీందర్ చారి, హరిందర్ యాదవ్, ప్రభాకర్ చారీ మరియు,25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు కాలనీ వాసులు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తాం..

### –జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి.



**నమస్తే హైదరాబాద్** కాంగ్రెస్ మోసాలను ఎక్కడికక్కడ ఎండగడతామన్న మంచిరెడ్డి. స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో కనిపించడం లేదని , నిర్వహిస్తే పంచాయతీలు , పరిషత్ ల మీద గులాబీ జెండా ఎగరవేస్తామని మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిలిచెప్పారు. శంషాబాద్ లోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట గడిచిన 22 నెలలుగా నాటకాలాడుతున్న రేవంత్ ప్రభుత్వం మొదట్లోనే ఎందుకు జిఓ జారీ చేయలేదని ఆమె నిలదీశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా వారిని నిలువునా వంచించారని మండిపడ్డారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే రాజ్యాంగబద్ధంగా చర్యలు చేపట్టవలసిందిపోయి జిఓ జారీ చేయడం కేవలం కాలయాపనకోసమేనని ఆమె విమర్శించారు. బిసి రిజర్వేషన్లకు అసెంబ్లీ తీర్మానం , గవర్నర్ ఆమోదం , కేంద్ర ఆమోదం దానికోసం ఢిల్లీలో ధర్నా తదితర నాటకాలతో 22 నెలలు కాలయాపన చేసిన రేవంత్ రెడ్డి చివరగా మోసపూరిత జిఓ జారీ చేసి మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. వాస్తవాలను గమనించలేనంత అమాయకంగా ప్రజలు లేరని , సమయానుకూలంగా మోసకారి కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం బిఆర్ఎస్ పార్టీదేనని , ఏ రిజర్వేషన్లు వచ్చినా సిద్ధంగా ఉండాలని క్యాడర్ కు సూచించారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు , 420 హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని దానిని ఎండగడుతూ ఇంటికి ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గ్యారంటీలు – కాంగ్రెస్ బాకీలు వివరిస్తూ దసరా పండుగకు ఇంటింటికి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించనున్నట్లు వివరించారు.

## మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆత్మీయంగా విజయదశమి ఉత్సవం



**ఉప్పల్, సెప్టెంబర్ 28 ( నమస్తే హైదరాబాద్):** సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కీలక పాత్ర పోషిస్తోందని ఆర్ఎస్ఎస్ వక్తలు చిన్న బోయిన బలరాం , శివకోటి లు అన్నారు. దసరా ఉత్సవంలో పాలుపంచుకుంటున్న స్వయం సేవకులకు అభినందనలు తెలిపారు. చిలుకా నగర్, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవంలో చిన్న బోయిన బలరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయంలి ఆత్మీయ వాతావరణం లో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు. సంఘ కార్య శతాబ్ది కార్యక్రమాల భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. పూర్తి గణవేష్ తో (యూని ఫామ్) వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కళకళలాడింది. కాలనీలోని స్థానికులు కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. విజయదశమి స్ఫూర్తిని చిలుకనగర్, మల్లికార్జున నగర్ వాసులు కుటుంబంతో సహా పంచుకున్నారు.

కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ చిన్న బోయిన బలరాం 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలుగా సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటున్నదని సోదాహరణంగా వివరించారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకువచ్చాయని అన్నారు.

## శ్రీనగర్ కాలనీలో దేవి నవరాత్రుల ఉత్సవాలు- ఆ బంజానేయ ఆలయ కమిటీ చైర్మన్ ఆకునూరి సత్యనారాయణ

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ పట్టణం శ్రీనగర్ కాలనీ పానగల్ రోడ్ శ్రీ అబంజనేయ స్వామి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆదివారం మహా చండి అలంకారంగా దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలే కమిటీ చైర్మన్ ఆగునూరి సత్యనారాయణ మాట్లాడారు అమ్మవారు ఆశీస్సులు శ్రీనగర్ వాసులకు పట్టణ ప్రజలకు, పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో, పాడి పశుసంపదలతో, అష్ట ఐశ్వర్యాలతో కలగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకునూరి లక్ష్మీనారాయణ, రాగిణి లక్ష్మమ్మ, ఉమారాణి, రేణుక, శివ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు




## ఎన్ ఆర్ ఎస్ కాలేజీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో ఆదివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను స్వయంగా తయారు చేసి వాటికి పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ ఆడుతూ ఆట పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ , పలువురు లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# బతుకమ్మ ఆట-పాట తెలంగాణ సంస్కృతి.

## పూలను పూజించే సంస్కృతి మన తెలంగాణది చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ పరిధిలోని గోపిరెడ్డి నగర్ లో జరిగిన బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి వారి సతీమణి చింతకుంట్ల మంగమణి గార్లు పాల్గొని, జగన్మాత కనకదుర్గమ్మ దేవికి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బతుకమ్మ ఆటపాట తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని , ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పూలను పూజించే సంస్కృతి ఉందని అన్నారు. పట్టణ పరిధిలోని గోపిరెడ్డి నగర్ లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి మొదటి ప్రాధాన్యతగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. ప్రతి మహిళ బతుకమ్మ స్ఫూర్తితో తమ లక్ష్యాలను చేరుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, న్యాయవాది కొండల్ రెడ్డి, వీరారెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, రామారావు, సాయి కృష్ణమాచారి, రవీందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి సతీమణి మంగమణి, బెంగళూరు హైకోర్టు అడ్వకేట్ పద్మ, లలితా దేవి, లింగమ్మ, మాధవి, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం ఉర్లుగొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డెంపూడి లక్ష్మీనారాయణ సైదమ్మా గార్ల కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వధించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారు. ఇట్టి కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, మైనార్టీ నాయకులు జానీ, నర్సయ్య, వెంకన్న మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, బంధువులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం.



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలో అంబేద్కర్ కాలనీలో ఉన్న లక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి ఆలయం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 8వ రోజు కావడంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య, సింగిల్ విండో చైర్మన్ తోట జ్యోతి శ్రీను మరియు రత్తయ్య, నెమ్మది దేవమని పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలాగే ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాల లక్ష్మి అవతారాలతో దర్శనమిస్తున్నారని ఈ క్రమంలో ఆదివారం చండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. కోదాడలో ఎక్కడ లేని విధంగా శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి ఆలయం నిర్మాణంలో అంబేద్కర్ కాలనిలో మాత్రమే ఉన్నదని ఈ ఆలయానికి దాతలు ఎవరైనా ఉంటే ఆలయ నిర్మాణానికి సహకరించగలరని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణంలో వివిధ హోదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, అమ్మవారి భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నాను.... అధైర్య పడవద్దు

## రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పిటిసి మోతిలాల్



**నమస్తే హైదరాబాద్ :** నేనున్నాను... అధైర్య పడవద్దని ఓ నిరుపేద కుటుంబానికి పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్ భరోసా కల్పించారు. తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన దీరావత్ శిరీష నేరేడుచర్ల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శిరీష కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఇప్పటికే శక్తికి మించి వేలాది రూపాయలు ఖర్చు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యం చూపారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ తన వంతు ఆర్థిక సహకారంతో పాటుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కూడా పరిహారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహకారం అందించిన మాజీ జెడ్పిటిసి మోతిలాల్ కు శిరీష కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బెట్టే తండా గ్రామ శాఖ అధ్యక్షులు బండవత్ నాగేష్ నాయక్ బండవత్ శ్రీను మాలోతు శ్రీను బండవత్ కిషన్ మాలోతు నాగేశ్వరావు మాలోతు నాగు ధీరావత్ మంగ్య బండవత్ నాని డాక్టర్ సందీప్ మలోతు సందీప్ నాయక్ మలోతు ప్రసాద్ నాయక్ ధీరవత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం....



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తిపట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత ఆరు రోజులు గా 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆదివారం 7 వ రోజు శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి పార్టీ నాయకులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయనకు దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ మన పెద్దలు సంపద, సనాతన ధర్మం, హిందూ సంస్కృతి సంప్రదాయాలను మనకు అందించారు అని ఇప్పుడు సంపదను కాపాడుకుంటూ, సనాతన ధర్మాన్ని మన పిల్లలకు నేర్పాడం లేదు అని అన్నారు, దైవ భక్తి,దేవతల చరిత్ర గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆచారి ని,కండె హరిప్రసాద్ ను, స్థానిక బిజెపి పార్టీ నాయకులను దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. అనతరం పట్టణానికి చెందిన జే ఎస్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు శేఖర్ ఆద్వర్యంలో చిన్నరులచే నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది డాన్స్ మాస్టర్ శేఖర్ ను చిన్నారులను మెమెంటో తో సన్మానం చేశారు. ఆనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ ఆద్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ లో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయల స్కాలర్ షిప్ పట్టణానికి చెందిన 5 మంది విద్యార్థులకు ఈరోజు వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు,అధ్యక్షుడు బాదం రాఘవేందర్ లు అందజేశారు. ఈసందర్భంగా దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతో సహాయం గా ఉంటుంది అని తాను ఇలాంటి ప్రోత్సాహం కోసం 5 లక్షలు 50 మందికి కి సహాయం అందించడం జరిగింది అన్నారు. ఆదే విధంగా సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల కు లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఇద్దరికీ రాచూరి రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదానాలు పుణ్యకార్యాలు.

**దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి.**

**బతుకమ్మ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి.**

**తిలక్ నగర్ లో మహా అన్నదానం ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు.**



**నమస్తే హైదరాబాద్ :** అన్నదానాలు పుణ్యకార్యాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని తిలక్ నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న తిలక్ నగర్ వాసులను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. మహిళలు బతుకమ్మ పండుగను ఆనందోత్సాలతో నిర్వహించుకోవాలన్నారు బతుకమ్మ పండుగ కుముందస్తు గా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఈ నష్టం ముందు డబ్బు పెద్ద విషయం కాదు..




తమిళనాడులోని కరూర్ కన్నీరుపెడుతోంది. రాజకీయ నాయకుడిగా మారిన అభిమాన హీరోను చూడటానికి కరూర్ ప్రజలు పోటెత్తారు. అయితే, కార్నర్ మీటింగ్ కాస్తా, మృత్యుక్షేత్రంగా మారింది. 39 కుటుంబాల్లో తీరని వేదన మిగిలింది. తమిళనాడులోనే కాదు, యావత్ దేశంలోనూ విషాదం నింపింది. తమిళనాడులోని కరూర్‌లో టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో శనివారం రాత్రి తొక్కిసలాట జరిగింది.. ఈ ఘటనలో ఇప్పటివరకు 39 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర విషాదంలో 10 మంది చిన్నారులు, 18 మంది మహిళలు ప్రాణాలు కోల్పోయారు.. ఇంకా కరూర్‌లోని వివిధ ఆస్పత్రుల్లో 95 మందికి చికిత్స పొందుతున్నారు. వీరిలో పలువురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు.కాగా.. కరూర్ తొక్కిసలాట ఘటనపై స్పందించిన తన హృదయం ముక్కలైందంటూ పేర్కొన్నారు.

దుఃఖం, బాధలో మునిగిపోయానని.. ఈ బాధ భరించలేనిది.. వర్ణించలేనిది అంటూ ట్వీట్ చేశారు.. ఈ క్రమంలోనే.. ఆదివారం కరూర్ బాధితులకు %ఎఖ% విజయ్ పరిహారం ప్రకటించారు. చనిపోయినవారి కుటుంబాలకు రూ.20 లక్షలు పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.2 లక్షల పరిహారం అందించనునట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు.

# సినిమా



## చిన్నప్పుడు విన్న కథలతోనే సినిమా తీస్తారనుకోలేదు

దసరా కానుకగా అడియన్స్ ముందుకు రాబోతున్న సినిమాల్లో కాంతార చాప్టర్ 1 ఒకటి. కన్నడ హీరో రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో సూపర్ హిట్ అయిన కాంతార చిత్రానికి ప్రీక్వెల్ ఇది. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 2న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన కాంతార చాప్టర్ 1 ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చారు యంగ్ టైగర్ ఎన్టీఆర్. అయితే ఈ వేడుకకు సింపుల్ గా వచ్చిచన తారక్.. ఎక్కువ సేపు నిలబడలేకపోతున్నానని అన్నారు. కుడి చేసి భుజం దిగువన చేయి పెడుతూ నొప్పితో ఫీలవుతున్నట్లు కనిపించారు. ఈ వేడుకలో తారక్ మాట్లాడుతూ.. తాను చిన్నప్పుడు విన్న కథలతో సినిమా రూపొందుతుందని అనుకోలేదని అన్నారు.ఎన్టీఆర్ మాట్లాడుతూ.. "దాదాపు నాకు మూడేళ్ల వయసున్నప్పుడు.. అమ్మమ్మ కుందాపుర సమీపంలోనే మన ఊరు అని చెప్పేది. అందుకు సంబంధించిన కథలు చెప్పేది. అవన్నీ నాకు నచ్చేవి. ఇలా నిజంగానే జరుగుతుందా ? అని నాకు చాలా సందేహాలొచ్చేవి. గుళిక, పంజుర్లి గురించి తెలుసుకోవాలనిపించేది. నేను చిన్నప్పుడు విన్న ఆ కథలతోనే ఓ దర్శకుడు సినిమా తెరకెక్కిస్తాడని అనుకోలేదు. నా సోదరుడు రిషబ్ శెట్టి దాన్ని సాధ్యం చేశాడు. నేను బాల్యంలో విన్న కథలు ఇప్పుడు తెరపై చూసి ఆశ్చర్యపోయాను. దాని గురించి మాటల్లో చెప్పలేను. కథ తెలిసి నేనే ఇలా అయిపోతే.. కొత్త తెలుసుకున్నవారు ఏమయ్యారో అదే ఈ కాంతార ఫలితం. ఈ దసరాకు అందరూ కాంతార చాప్టర్ 1 సినిమా చూసి ఆశీర్వదించండి. " అంటూ చెప్పుకొచ్చారు.రిషబ్.. అరుదైన దర్శకుడు.. అలాగే నటుడు. ఆయనలోని డైరెక్టర్ ను యాక్టర్ డామినేట్ చేయడం కాదు.. 24 విభాగాలను డామినేట్ చేస్తారు. కాంతార చిత్రాన్ని ఈ స్థాయిలో తెరకెక్కించడం మరెవరి వల్ల సాధ్యమయ్యేది కాదు. మా అమ్మను ఉడుపి కృష్ణుడి ఆలయానికి తీసుకెళ్లాలనేది ఎప్పటినుంచో నా కోరిక. రిషబ్ వల్ల ఆ దర్శన భాగ్యం దక్కింది. తమ పనులను పక్కనపెట్టి ఆయన కుటుంబం మా కోసం వచ్చింది. నన్ను కుటుంబసభ్యుడిగా చూసుకున్నారు. అప్పుడే కాంతార చాప్టర్ 1 కోసం ఎంతగా కష్టపడుతున్నారో అర్థమైంది అని అన్నారు. కొన్ని రోజుల క్రితం ఎన్టీఆర్ ఓ షూటింగ్ లో గాయపడిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన ఎక్కువ సేపు నిలబడలేకపోతున్నానని.. అలాగే గట్టిగా మాట్లాడలేకపోతున్నానని అన్నారు.





## పసుపు నీరు లేదా పసుపు పాలు.. ఆరోగ్యానికి ఏది మంచిది..

పసుపు అనేది స్వయంగా యాంటీబయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా దీనిలో అనేక పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల దీనిని పాలు లేదా నీటిలో దేనిలో కలిపి తాగిన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ రెండు పదార్థాలతో పసుపును కలలి తాగడం వల్ల శరీరంపై భిన్నమైన ప్రభావాలు ఉంటాయి. ఉదాహరణకు, మనం బరువు తగ్గాలనుకుంటే లేదా శరీరాన్ని నిర్విషీకరణ చేయాలనుకుంటే, పసుపును నీటితో తీసుకోవాలి. మీరు పాలతో పసుపు తీసుకున్నప్పుడు, అది వెంటనే శరీరంలోకి శోషించబడుతుంది ఎందుకంటే దీనిని పాలతో కలిపినప్పుడు, ఇది కాల్షియంను అందిస్తుంది. ఇది మన ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు దీన్ని మీ సాధారణ ఆహారంలో చేర్చుకోవాలనుకుంటే, పాలతో తీసుకోండి. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అలాగే జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది.

పసుపు వల్ల కలిగే ప్రయోజాలు

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లోని సమాచారం ప్రకారం.. పసుపు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది వృద్ధాప్యం, ఊబకాయంతో సంబంధం ఉన్న గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి దోహదపడుతుంది. అలాగే ఇది మెదడు కణాల అభివృద్ధిని పెంచడానికి సహాయపడుతుంది. పసుపు వాపును కూడా నివారిస్తుంది. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. కర్కుమిన్ సప్లిమెంట్లు కీళ్ల వ్యాధి అయిన ఆర్థరైటిస్ ఉన్న రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి.

పసుపు నీటిని ప్రయోజనాలు

శరీర డిటాక్స్ చేసుకోవడం లేదా బరువు తగ్గాలనుకునే వారికి పసుపు నీరు మంచి ఎంపిక. దీన్ని మీరు మీ ఆహారంలో చేర్చుకోవాలనుకుంటే, ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం మంచిది. పచ్చి పసుపు ముక్కలను కోసి రాత్రంతా నీటిలో నానబెట్టడం లేదా పచ్చి పసుపును తురుము నీటిలో వేసి బాగా మరిగించి, గోరువెచ్చగా త్రాగడం మంచిది. మీరు రుబ్బిన పసుపును ఉపయోగించాలనుకుంటే, ఇంట్లో పసుపు ముద్దలను రుబ్బుకోవడం మంచిది.

పసుపు పాలు వల్ల కలిగే ప్రయోజనాలు

మీరు పసుపును పాలలో వేసుకొని తాగాలనుకుంటే.. పసుపును ఇంట్లోనే తయారు చేసుకోవడానికి ప్రయత్నించండి లేదా పేరున్న బ్రాండ్‌ను కొనండి. ఎందుకంటే బయట చాలా రకాల పసుపులు కల్తీగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రావచ్చు. మీరు పసుపు పాలును తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది, మంచి నిద్రను పొందుతారు అలాగే ఎముకలు, కండరాల ఆరోగ్యంగా ఉంటాయి. ఎందుకంటే పాలలో ఉండే కాల్షియం, బి12, విటమిన్ డితో పాటు పసుపు కూడా ప్రయోజనాలను అందిస్తుంది. బి12 శరీరంలో హిమోగ్లోబిన్‌ను పెంచడానికి సహాయపడుతుంది.



## పది రోజుల్లో స్లిమ్ అవ్వాలనుకుంటున్నారా?

జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, గుండె ఆరోగ్యం, బరువు తగ్గడం, చర్మ కాంతి, మధుమేహ నియంత్రణకు వెల్లుల్లి, తేనె మిశ్రమం అద్భుతమైన దివ్యౌషధంగా నిపుణులు చెబుతున్నారు. ఈ రెండింటి కలయిక శరీరానికి వ్యాధులతో పోరాడే శక్తిని అందిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరాన్ని లోపల నుండి విషాన్ని తొలగిస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. అందుకే వెల్లుల్లిని సహజ యాంటీబయాటిక్ అంటారు. ఇక తేనె విషయానికి వస్తే, ఇది యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు, ఎంజైమ్‌లతో సమృద్ధిగా ఉంటుంది. ఇవి శరీరానికి బలాన్ని ఇవ్వడంలో, వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకున్నప్పుడు, వాటి శక్తి అనేక రెట్లు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.ఖాళీ కడుపుతో తేనె, వెల్లుల్లి తినడం వల్ల కలిగే మొదటి ప్రయోజనం ఏమిటంటే అది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సాధారణ సమస్యలను వదిలించుకోవడానికి సహాయపడుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్రేగులలో పేరుకుపోయిన హానికరమైన బ్యాక్టీరియా నశించి శరీరంలో మంచి బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. తద్వారా జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

రెండవ పెద్ద ప్రయోజనం ఏమిటంటే తేనె, వెల్లుల్లి తినడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. మారుతున్న వాతావరణంలో వచ్చే జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో ఈ మిశ్రమం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. తరచుగా అనారోగ్యానికి గురయ్యే వారికి ఇది దివ్యౌషధం. మూడవ ప్రధాన ప్రయోజనం గుండె ఆరోగ్యానికి సంబంధించినది. వెల్లుల్లిలోని పదార్థాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. తేనె దీనిలో సమతుల్యతను కాపాడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ మిశ్రమం గుండెపోటు ప్రమాదం ఉన్నవారికి ఉపశమనం కలిగిస్తుంది.

## బుమ్రా రివేంజ్ మాములుగా లేదుగా.. హారిస్ రౌఫ్‌కు మెంటలెక్కించే సెలబ్రేషన్స్

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో, భారత పేస్ సంచలనం జస్‌ప్రీత్ బుమ్రా ప్రదర్శించిన సెలబ్రేషన్ ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. పాక్ బౌలర్ హారిస్ రౌఫ్‌ను అవుట్ చేసిన వెంటనే, బుమ్రా చేసిన "విమానం కూలిన" (ప్లేన్ క్రాష్) సంజ్ఞ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన గత మ్యాచ్‌లలో పాకిస్తాన్ ఆటగాడు హారిస్ రౌఫ్, బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు భారత అభిమానులను ఉద్దేశించి "జెట్ కూలిపోతున్న" సంజ్ఞ చేశాడనే ఆరోపణలు వచ్చాయి. ఈ సంజ్ఞ భారత సైనిక కార్యకలాపాలను, ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించి పాకిస్తాన్ చేసిన నిరాధారమైన వాదనలను ఎత్తిచూపే విధంగా ఉందని, ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని భారత అభిమానులు, కొందరు క్రీడా విశ్లేషకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆదివారం (సెప్టెంబర్ 28, 2025) దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో, భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల దాటికి పాక్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. ఈ క్రమంలో, ఇన్నింగ్స్ చివరి దశలో బుమ్రా రంగంలోకి దిగాడు.

పదునైన యార్కర్‌తో హారిస్ రౌఫ్ వికెట్లను గిరాటేసిన వెంటనే, బుమ్రా ఒక్కసారిగా ఉత్సాహంతో ఊగిపోయాడు. గ్రీన్‌షైట్‌లో విజయం సాధించిన ఆనందంలో, బుమ్రా తన రెండు చేతులను విమానం రెక్కల్లా చాచి, రౌఫ్ గతంలో చేసిన సంజ్ఞను అనుకరిస్తూ 'జెట్ సెలబ్రేషన్' చేశాడు. ఈ సంజ్ఞ, గతంలో రౌఫ్ చేసిన "విమానం కూలిన" సంజ్ఞకు బుమ్రా ఇచ్చిన "రుచి చూపించడం" (%ఖ్ఖర్వ శీట ష్ట్రఅం శీషఅ ఎవసఅ-ఎఱఅవ%)గా అభిమానులు భావించారు.

అభిమానుల స్పందన, వైరల్..

బుమ్రా చేసిన ఈ సెలబ్రేషన్ స్టేడియంలోని భారత అభిమానులను ఉర్రూతలూగించింది. కెమెరాలు, సోషల్ మీడియా దృష్టి మొత్తం బుమ్రా వైపు మళ్లింది. "పర్‌ఫెక్ట్ రివెంజ్," "బుమ్రా ది కింగ్ ఆఫ్ యార్కర్స్ అండ్ సెలబ్రేషన్స్," అంటూ భారత అభిమానులు ఈ వీడియోను విపరీతంగా షేర్ చేశారు. మైదానంలో ఆటతీరుతో సమాధానం చెప్పడం, అది కూడా గతంలో తమను రెచ్చగొట్టిన ఆటగాడిపైనే చూపించడం ఈ సంఘటనను మరింత ఆసక్తికరంగా మార్చింది.

బుమ్రా వేసిన ఆ యార్కర్‌కి హారిస్ రౌఫ్ వద్ద సమాధానం లేదు. అద్భుతమైన డెలివరీతో రౌఫ్ వికెట్ పడగొట్టిన బుమ్రా, తన స్టైల్‌లో ఇచ్చిన గట్టి కౌంటర్ క్రికెట్ చరిత్రలో మరో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది. ఈ విజయం, మైదానంలో భారత ఆధిపత్యాన్ని, ఆటగాళ్ల ఆత్మవిశ్వాసాన్ని స్పష్టంగా తెలియజేసింది.




## బుమ్రా కెరీర్‌లోనే మాయని మచ్చ..

ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ప్రారంభమైన వెంటనే, పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ భారత స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాను లక్ష్యంగా చేసుకుని భారీ రికార్డు సృష్టించాడు. సాహిబ్‌జాదా ఫర్హాన్ మరోసారి పాకిస్తాన్‌కు మంచి ఆరంభం ఇవ్వగలిగాడు. సూపర్ ఫోర్ మ్యాచ్‌లో కూడా ఇలాంటి దృశ్యం కనిపించింది. ఈసారి, అతను బుమ్రా డెలివరీని బౌండరీ మీదుగా కొట్టడం ద్వారా చరిత్ర సృష్టించాడు.

బుమ్రాపై ఫర్హాన్ భారీ రికార్డు..

దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి భారత్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను సాహిబ్‌జాదా ఫర్హాన్, ఫఖర్ జమాన్ ప్రారంభించారు. ఇన్నింగ్స్‌లోని మూడవ ఓవర్‌ను జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ చేయగా, ఆ ఓవర్‌లోని మూడవ బంతిని సాహిబ్‌జాదా ఫర్హాన్ శక్తివంతమైన సిక్స్ బాదాడు. ఈ షాట్ మ్యాచ్‌కు అద్భుత ఆరంభాన్ని అందించడమే కాకుండా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రాపై అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును ఫర్హాన్ నెలకొల్పాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రాపై ఇది అతని మూడవ సిక్స్. సూపర్-4 మ్యాచ్‌లో బుమ్రాపై అతను రెండు సిక్స్‌లు కూడా కొట్టాడు. టి20 ఇంటర్నేషనల్‌లో బుమ్రాపై మూడు సిక్స్‌లు కొట్టిన ప్రపంచంలోనే తొలి బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్. అతనితో పాటు, జింబాబ్వేకు చెందిన ఎల్టన్ చిగుంబురా, వెస్టిండీస్‌కు చెందిన లెండిల్ సిమ్మన్స్, కీరాన్ పొలార్డ్, న్యూజిలాండ్‌కు చెందిన మార్టిన్ గుప్టిల్, ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్ బుమ్రాపై రెండు సిక్స్‌లు కొట్టారు.

సాహిబ్‌జాదా ఫర్హాన్ హాఫ్ సెంచరీ..

ఈ మ్యాచ్‌లో సాహిబ్‌జాదా ఫర్హాన్ కూడా 35 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. అతను 38 బంతుల్లో 57 పరుగులు చేసి కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు, అందులో 5 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. అయితే, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన బంతితో తన ఇన్నింగ్స్‌ను ముగించాడు. ముఖ్యంగా, ఇది భారత్‌పై అతని రెండవ అర్ధ సెంచరీ. గతంలో, సాహిబ్‌జాదా ఫర్హాన్ సూపర్ 4 మ్యాచ్‌లో టీమ్ ఇండియాపై కూడా అర్ధ సెంచరీ సాధించాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..